# అంకితం

## -రావినూతల సువర్ణాకన్నన్

రాత్రి పన్నెండు గంటలు కావస్తోంది.

దాదాపు ఊరంతా నిద్రావస్థలో వుంది. నేను మాత్రం నా గదిలో టేబుల్ ముందు కూర్చుని ఓ వారపత్రిక కోసం సీరియస్‌గా సీరియల్ రాసుకుంటున్నాను.

నా ఏకాగ్రతకి భంగం కలిగిస్తూ ఫోన్ మోగింది. 'ఇంత రాత్రప్పుడు ఫోనా?' క్షణం నా కళ్లల్లో రవ్వంత కంగారు చోటు చేసుకుంది.

కారణం మా పిల్లలిద్దరూ స్టేట్స్‌లో వున్నారు. వాళ్లు కాదుకదా అనుకుంటూ గభాల్న ఫోన్ తీసి ''హలో'' అన్నాను రవ్వంత ఆతృతగా.

''హలో'' అని మెల్లగా వినిపించింది ఓ మగగొంతు.

''హలో...'' అప్రయత్నంగా అన్నాను.

''నమస్తే మేడమ్''

''మీరు?''

''మీ అభిమానిని''

అంతే! నాలోని కంగారు మాయమై ఆ స్థానంలో చికాకు చోటు చేసుకుంది.

''చెప్పండి'' అన్నాను క్లుప్తంగా.

''మీరంటే...ఐమీన్ మీ రచనలంటే నాకు చాలా ఇష్టం'' అన్నాడతను.

''థాంక్స్. కానీ ఆ మాట చెప్పడానికిదా సమయం?'' నా గొంతులోకి తీక్షణత వచ్చేసింది.

''సారీ మేడమ్. నేనిప్పుడే ట్రైన్ దిగాను. దిగగానే ఓసారి మీ గొంతు వినాలనిపించింది. ఎస్ మేడమ్. మీ తియ్యని గొంతంటే కూడా నాకు చాలా ఇష్టం'' ఉత్సాహంగా అన్నాడతను.

''నా గొంతంటే ఇష్టమా? నా గొంతు ఎప్పుడైనా విన్నారా?'' చిరాకుని తొక్కిపెడుతూ అన్నాను.

''వినడం ఏమిటండీ బాబూ! స్టడీ చేశాను. మీరు చక్కగా రచనలు చేస్తారు, చక్కగా మాట్లాడతారు. తియ్యగా నవ్వుతారు. మధురంగా పాడుతారు. హాయిగా ఆదరిస్తారు. అందుకే...అందుకే మీరంటే నాకు ప్రాణం'' అదోలాంటి తన్మయత్వంతో అన్నాడతను.

క్షణం కొయ్యబారిపోయాను.

ఇలా అభిమానులు షాక్ చేయడం నాకు కొత్తేంకాదు గానీ ఇతనిలా మాట్లాడ్డం మాత్రం కొత్తే''

''మేడమ్''

''చెప్పండి'' అన్నాను నీరసంగా.

''చెప్పడానికేం లేదండీ. ఓసారి మీతో మాట్లాడాలనిపించింది. మాట్లాడాను.'' నవ్వాడతను.

''మాట్లాడారుగా? ఇంక ఫోన్ పెట్టేయనా?'' కాస్త కఠినంగా అన్నాను.

''అమ్మో! అంత పని చేయకండి. మీ ఫోన్ నెంబర్ సంపాదించేసరికి నా తలప్రాణం తోకకొచ్చినంత పనయింది. ప్లీజ్. ఏదైనా మాట్లాడండి'' అతని గొంతులో అభ్యర్ధన.

''మిస్టర్''

''ప్రశాంత్'' అందించాడతను.

''ఆ! మిస్టర్ ప్రశాంత్. ఎంత అభిమానం వున్నా ఇలా అర్ధరాత్రి ఫోన్ చేయడం సభ్యత కాదని మీకు తెలియదా?'' కాస్త మృదువుగానే అన్నాను.

నిజంగా అతనన్నట్టే నాకు ఒకర్ని నొప్పించి మాట్లాడ్డం అలవాటులేదు.

''అఫ్‌కోర్స్! కానీ నేను అసభ్యంగా ఏం మాట్లాడ్డం లేదు మేడమ్'' అన్నాడతను.

''ఓకే. రేపు మాట్లాడుకుందాం. అవతల పత్రికవాళ్లకి మేటరందించాలి''

''థాంక్యూ! మీ ఇంటి అడ్రస్ చెప్పండి'' మరింత ఉత్సాహంగా అన్నాడతను.

''యడ్రసా? అడ్రెస్సెందుకు?''

''మరి మనం మాట్లాడుకోవాలికదండీ'' నవ్వాడతను

ఈసారి నాకు నిజంగానే కోపం వచ్చింది.

''చూడండి మిస్టర్. ఏమన్నా మాట్లాడాలనుకుంటే ఫోన్‌లోనే మాట్లాడండి'' అన్నాను కఠినంగా.

అతను చిన్నబుచ్చుకున్నట్లున్నాడు.

''మిమ్మల్ని చూడాలని వుంది మేడమ్'' కాస్త మెల్లగా.

''చూడండి''

''ఇంటికి రావడం ఎలా?''

''ప్రస్తుతం నా సీరియల్స్ రెండు వస్తున్నాయి. వాటిలో నా ఫోటోలున్నాయి. మీరు నిరభ్యంతరంగా చూసుకోవచ్చు. గుడ్‌నైట్'' అంటూ రిసీవర్ పెట్టేశాను.

నా మనసంతా చిరాగ్గా అయిపోయింది.

మళ్లీ ఫోన్ మోగింది.

విసుగ్గా తీశాను. మళ్లీ అతనే.

''మీరు వెన్నెల కురిసినంత హాయిగా మాట్లాడతారు. ఇప్పుడేంటి మేడమ్ నిప్పులు చెరుగుతున్నట్లు మాట్లాడుతున్నారు?'' అన్నాడతను.

''ఏమిటీ అర్ధరాత్రి న్యూసెన్స్?'' అరిచినట్లుగా అన్నాను.

''ఏం లేదు మేడమ్. నేను మిమ్మల్ని కలవాలి. మీతో నేరుగా మాట్లాడాలి. గుండెల్లో పదిలపరచుకున్న ఓ కోరిక తీరాలి. అప్పుడే నాకు మనశ్శాంతి'' అన్నాడతను భారంగా.

అతని పిచ్చి అభిమానానికి నవ్వొచ్చింది. ఏదో అనుమానం కూడా మనసులో చోటు చేసుకుంది.

''మీరేం చేస్తుంటారు?'' శాంతంగానే అడిగాను.

''గాలికి తిరుగుతుంటాను''

''వ్వాట్''

''కంగారుపడకండి. నాకు నిలకడైన ఉద్యోగం ఏంలేదు. అలా అని పేదవాడ్ని కాదు. రచయితలంటే ఇష్టం. మీరంటే మరీ మరీ ఇష్టం. అందుకే మిమ్మల్ని ఓ కోరిక కోరాలని ఎన్నాళ్లుగానో అనుకుంటున్నాను. మరి రేపు మిమ్మల్ని కలవచ్చా?'' వేడికోలుగా అన్నాడతను.

''సారీ! రేపు ఉదయం నేను మా ఊరెళ్తున్నాను. వారందాకా రాను. వచ్చాక కలుద్దాం. మరోమాట. ఇలా అర్ధరాత్రుళ్లు ఫోన్‌చేసి నన్ను విసిగించకండి'' అని ఫోన్ పెట్టేశాను.

అతను మళ్లీ ఫోన్ చేస్తాడేమోనని భయపడ్డానుగానీ అతను చేయలేదు. కాస్త రిలీఫ్‌గా ఫీలయినా ఇంక ఏం రాయలేక పక్కమీద ఒరిగిపోయాను.

★★★

బందరులోని మా గెస్ట్‌హౌస్‌లో వాచ్‌మన్ అందించిన కాఫీ తాగి మార్నింగ్‌వాక్‌కి బయలుదేరుతుండగా ఓ యువకుడు గేటు తీసుకుని లోపలికొచ్చాడు.

అతనికి ముప్ఫయి ముప్పయయిదేళ్లుండవచ్చు. చామనఛాయ. సామాన్యమైన ఒడ్డుపొడవు, ఒత్తయిన జుట్టు చెరిగి నుదుటిమీద పడుతోంది. తాగినవాడి కళ్లలా ఎర్రగా ఉన్నాయి. బట్టలు నలిగినా నీట్‌గానే ఉన్నాయి.

''మీరు...?'' ప్రశ్నార్థకంగా చూశాను.

''గుడ్‌మార్నింగ్ మేడమ్. నేను ప్రశాంత్‌ని. అదే మీ అభిమానిని'' లోనికొస్తూ అన్నాడతను.

నేను తృళ్లిపడ్డాను.

''మీరా? మీరిలా వచ్చారేమిటి?'' అన్నాను అప్రయత్నంగా.

''మీ గురించి ఎంక్వయిరీ చేస్తే ఇక్కడికొచ్చారని తెలిసింది. అందుకే ఇలా వచ్చాను. అలా కూర్చోవచ్చా?'' గార్డెన్‌లోవున్న కుర్చీలకేసి చూపిస్తూ అన్నాడతను.

నేను అయిష్టంగానే కదిలాను.

ఇద్దరం కూర్చోగానే వాచ్‌మెన్ కాఫీ అందించాడు. అలా అభిమానులు రావడం, అతను కాఫీలు ఇవ్వడం అలవాటే.

''మీరిలా చెప్పాపెట్టకుండా రావడం నాకేం బాలేదు. అసలు నా దగ్గరికి అపాయింట్‌మెంట్ లేకుండా ఎవరూ రారు?'' గంభీరంగా అన్నాను.

''నేను పొరుగూరివాడ్ని కదండీ. నా విషయంలో మీ రూల్స్ కాస్త సడలించుకోండి. మిమ్మల్ని చూడాలనిపించాక ఇక ఆగలేను. చూడండి నేను మనసులో ఏదీ దాచుకోలేను. అది ఎదుటివారికి కాస్త బాధ కలిగించవచ్చు. అలా అని ఆత్మవంచన చేసుకోలేం కదండీ'' గడగడా మాట్లాడేస్తున్నాడతను.

''చెప్పండి!'' అన్నాను క్లుప్తంగా.

''మీరు చాలా అందంగా వుంటారండీ''

''వ్వాట్?'' అదిరిపడ్డట్టయ్యాను.

''ముందే చెప్పాను కదండీ. నేను వున్నది వున్నట్లు మాట్లాడతానని''

''థాంక్స్. కానీ మీరు బావుంటారు అనే కన్నా మీ రచనలు బావుంటాయి అంటే నేనెక్కువ ఆనందించేదాన్ని'' అన్నాను గంభీరంగా.

''అఫ్‌కోర్స్. మీ రచనలు చదివాకే మిమ్మల్ని ఆరాధిస్తున్నాను''

''సంతోషం. ఇంతకీ నా నవలలు ఏం చదివారు?'' కాస్త వ్యంగ్యంగా అడిగాను.

అతను చెప్పాడు. ఏవి ఎందుకు బావున్నాయో వివరించాడు. నేనిచ్చే అంకితం మేటర్ని తనని తాను మరచినట్లు కళ్లకి కట్టినట్టు వివరించాడు.

నిజంగానే ఇతను నా వీరాభిమాని అని అర్థమయింది నాకు. అంకితం మేటర్ దగ్గర్నుంచి అంత గుర్తుంచుకున్న అతని జ్ఞాపకశక్తికి ఆశ్చర్యం కూడా కలిగింది. ఆపై రవ్వంత అభిమానం కలిగిందన్నమాట కూడా అబద్ధం కాదు.

''మీ అభిమానానికి కృతజ్ఞతలు. అన్నట్లు మీ కోరిక ఏదో అన్నారు. ఏమిటా కోరిక?'' కుతూహలంగా అడిగాను.

అతను మధురంగా నవ్వాడు.

''మీకా విషయం గుర్తుందన్నమాట! థాంక్స్''

''చెప్పండి'' అన్నాను కుతూహలంగా.

''మీ నవల నాకంకితం ఇవ్వాలి''

''ఏమిటీ?''

''ఎస్! మీరభిమానించే వాళ్లకి మీ నవల అంకితం ఇస్తారని నాకు తెలుసు. అందుకే మీరు నాకో నవల అంకితం ఇవ్వాలి''

నేను నవ్వాను.

''అంకితం అనేది అభిమానంతో తీసుకోవాలే గానీ అడిగి కాదు'' అన్నాను.

''అఫ్‌కోర్స్. మీరూ నన్ను అభిమానించండి''

''అంత అభిమానం పెరిగితే తప్పకుండా ఇస్తాను''

''ఇప్పుడు అభిమానంలేదా?'' సూటిగా చూశాడతను.

నేను ఇబ్బందిగా కదిలాను.

''మీ అభిమానాన్ని నేను సంపాదిస్తాను. మీ నవలని అంకితం తీసుకుంటాను'' అతని గొంతులో దృఢత్వం వుంది.

అతని అమాయకత్వానికి నవ్వొచ్చింది. అయినా తమాయించుకున్నాను.

''అంతేకాదు మీరు నాకిష్టమైన పాట పాడాలి''

''ఇంకా?'

''చెప్పనా?'' సూటిగా చూస్తూ అన్నాడతను.

ఆ చూపు ఎందుకో కలవర పరిచింది నన్ను.

''ఏమిటలా కంగారు పడుతున్నారు?'' నవ్వాడతను.

''కంగారా? నేనా? నెవ్వర్! చెప్పండి'' స్టడీగా కూర్చుంటూ అన్నాను.

''అయ్ వాంట్ కిస్ యూ'' నిస్సంకోచంగా అన్నాడతను.

అదిరిపడ్డాను.

''ఏమిటీ?'' విసురుగా అరిచినట్లు అన్నాను.

అతనేం బెదరలేదు.

''ఎస్! నా జీవిత ధ్యేయం అది. మీ రచన నాకంకితం ఇవ్వాలి. నాకిష్టమైన పాట నా చెవిలో గుసగుసగా పాడాలి. మీకు మీరుగా నా నుదురు చుంబించాలి. అలా జరిగి తీరుతుంది. ఇట్స్ మై ఛాలెంజ్''


''యూ బ్లడీ...గెటవుట్. అయ్ సే గెటవుట్'' ఆవేశంతో వణికిపోతూ అన్నాను.

నా అరుపుకి కంగారుగా వచ్చాడు ఎక్కడో పని చేసుకుంటున్న వాచ్‌మెన్.

అతను లేవలేదు. కులాసాగా నవ్వుతున్నాడు.

అతను పిచ్చివాడుకాదుకదా? అనిపించిందో క్షణం.

కానీ అతని వాలకం పిచ్చివాడిలా లేదు. కానీ ఇవేం మాటలు?



''ఏమిటమ్మా?'' కంగారుగా అడిగాడు వాచ్‌మెన్.

''ఇతన్ని బైటికి పంపెయ్'' ఆజ్ఞాపిస్తున్నట్లుగా అన్నాను.

వాచ్‌మెన్ అయోమయంగా అతనికేసి చూశాడు.

''చెప్పేది నీకే. ఇంకెప్పుడూ నీ మొహం నాకు చూపించకు'' అరిచాను అభిమానికేసి చూస్తూ.

''చూపించను. నువ్వే నన్ను చూడ్డానికి వస్తే?'' కులాసాగా అన్నాడతను.

నేను బిత్తరపోయాను.

అతని పిలుపు మేడమ్ నుంచి నువ్వు అనేంతవరకూ వచ్చింది.

''నేనా? నిన్ను చూడ్డానికా? ఛ! నీలాంటి వూరకుక్కల్ని చూడ్డానికి, రావడానికి నేనేం బజారు మనిషిని కాను మైండిట్'' అంటూ విసురుగా లోపలికెళ్లి తలుపు వేసుకున్నాను.

అతను లేచి వెళ్లబోతూ–

''నేనే గెలుస్తాను. నువ్వు నా దగ్గరికి పరుగెత్తుకుంటూ

వస్తావు'' అని నవ్వుతూ వెళ్ళిపోయాడు.

'నిజంగా వీడు పిచ్చివాడే' అనుకున్నాను.

తర్వాత భారంగా మంచంమీద వాలి కళ్ళు మూసుకున్నాను. ఆనాటి సంఘటన నాకెందుకో అవమానంగా అనిపించింది.

మనసంతా ఆ అభిమాని ఆలోచనలతో నిండిపోయింది.

★★★

వారంరోజులు గడిచిపోయాయి.

ప్రశాంత్ నుంచి రెండుమూడుసార్లు ఫోన్ రావడమూ, నేను మాట్లాడకుండానే ఫోన్ పెట్టేయడం జరిగింది. ఓసారి వస్తే వాచ్‌మెన్ గేటు అవతల్నించే పంపేశాడు నా మాటమీద.

అంతే! తర్వాత ఎలాంటి సమాచారం లేదు.

మనసుకి హాయిగా అనిపించింది.

అభిమానులుండడం ఆనందమేగానీ ఇలాంటి వీరాభిమానుల్ని భరించడం మాత్రం కష్టం అనిపించింది నామటుకు నాకు.

ఏవో పనులుండడంవల్ల మరో వారంరోజులు బందర్లోనే వుండాల్సి వచ్చింది.

ఆ రోజు సాయంత్రం మొక్కల మధ్యన కూర్చుని ఏదో నవల చదువుకుంటున్నాను.

అప్పుడు ఓ వృద్ధుడు వచ్చాడు.

ఖద్దరు బట్టలు, భుజాన కండువా, కళ్ళకి కళ్ళజోడు పెట్టుకుని హుందాగా ఉన్నాడు. అయితే ఆయన మొహం మాత్రం దీనంగా, ఏదో ఆందోళనగా వుంది.

నేను గభాల్న లేచి ఆయన్ను ఆహ్వానించి కూర్చోబెట్టాను. ఆయన వయసు, రూపం గౌరవించదగినవిలా వుండడంవల్ల కావచ్చు.

''బావున్నావా నర్మదా?'' అన్నాడాయన మెల్లగా.

నేను తృళ్ళిపడ్డాను. ఎక్కడో ఎప్పుడో విన్న గొంతు.

ఆయన మొహంలోకి పరిశీలనగా చూశాను.


''మీరు...?''

''గుర్తు పట్టలేదా? నేనమ్మా సుందరం మాస్టార్ని'' ఆయన గొంతు వణికింది.

కూర్చున్నదాన్నల్లా గభాల్న లేచి ఆయన చేతులు పట్టుకుని ఊపేస్తూ–

''మీరా మాస్టారూ? ఎన్నాళ్ళకెన్నాళ్ళకు. ఎక్కడున్నారు. ఏం చేస్తున్నారు? భారతెలా వుంది? చిన్నా ఏం చేస్తున్నాడు?'' అంటూ ప్రశ్నల వర్షం కురిపించాను.

ఆయన ఒకప్పటి మా తెలుగు మాస్టారు సుందర్రామయ్యగారు. నాకత్యంత ఇష్టులు. వాళ్ళ పిల్లలూ, నేనూ ప్రాణంగా తిరిగేవాళ్ళం.




కాలచక్రాల కింద జ్ఞాపకాలు నలిగిపోయి మనుషుల్నే గుర్తించలేని స్థితికి వచ్చాంగానీ లేకపోతే ఒక కుటుంబంగా వుండాల్సిన వాళ్ళం.

''భారతికి పెళ్ళయి బాంబేలో ఉంటోంది. నేను ఇక్కడే వుంటున్నాను'' మెల్లగా అన్నారాయన.

''మరి చిన్నా?'' ఆతృతగా అడిగాను.

చిన్నా నా డియరెస్ట్ ఫ్రెండ్. చిన్నప్పుడు అతనూ నేనూ చిలిపి తగవులు, కొట్టుకోవడం, తిట్టుకోవడం, మళ్ళీ కలుసుకోవడం, కాకెంగిలితో జీడీలూ అవి తినడం, నా కోసం చెరువులోకెళ్ళి కలువలు తేలేక కళ్ళు తేలేస్తే ఏవరో తీసి అతన్ని రక్షించడం అంతా కళ్ళముందు నిలిచింది.

ఆయన మాట్లాడలేదు.

''చిన్నా ఎక్కడున్నాడు? పిల్లలెందరు? భార్య బావుంటుందా?'' మళ్ళీ ప్రశ్నలవర్షం కురిపించాను.

''చిన్నా కూడా ఇక్కడే వున్నాడమ్మా?'' ఆయన గొంతు వణికింది.

''ఇక్కడే ఉన్నాడా? చూశారా ఇక్కడేవుండి నన్ను ఒక్కసారైనా చూడ్డానికి రాలేదు'' నిష్ఠూరంగా అన్నాను.

''ఇప్పుడు నువ్వు ఒక్కసారి మా ఇంటికి రాగలవా తల్లీ?'' దీనంగా అన్నాడాయన.

''ఇప్పుడా?''

''అవును. ఇంక అట్టే టైం లేదు''

''టైమా? దేనికి?'' అయోమయంగా అన్నాను.

''చిన్నా క్షణాలమద వున్నాడమ్మా! వాడింకెంతసేపో బతకడు.'' బావురుమన్నాడాయన.

నా కాళ్ళకింద భూమి కదిలినట్టయింది.

''ఏమయింది? చిన్నాకేమైంది?'' దాదాపు అతన్ని కుదిపేస్తూ అన్నాను.

''ఒక్కమాట చెప్తాను కోప్పడవుగా?''

''కోపడ్డమా? ఛ అదేం లేదు చెప్పండి''

''వాడు...వాడు నిన్ను ప్రాణాధికంగా ప్రేమిస్తున్నాడమ్మా''

''మాస్టారూ'' మరో పిడుగు పడింది నా నెత్తిమీద.

''అవును నర్మదా. వాడు నిన్ను ప్రేమించాడు. ఆరాధించాడు. నీ కోసమే బ్రతుకుతున్నాడు. నీ ఆనందమే తన ఆనందం అనుకుంటున్నాడు'' ఆయన గొంతు గరగరలాడింది.

''కానీ...నాకన్నా చిన్నా చాలా చిన్నవాడు'' తడారిపోతున్న గొంతుతో అన్నాను.

''అందుకే మేమంతా వాడి నోరు నొక్కేశాం. ఇది జరగదని వాడికీ తెలుసు. అందుకే పెళ్ళి జోలికి పోకుండా నీ ఆరాధనలోనే బతుకుతున్నాడు. ఒక్కసారి రా తల్లీ. నీకోసం ఆశగా ఎదురుచూస్తున్నాడు'' మరోసారి బావురుమన్నారాయన.

క్షణం ఆలస్యం చేయకుండా ఆయనతో బయలుదేరాను.

నా కాళ్ళు వణుకుతున్నాయి. గుండె వేగం రెట్టింపయింది.

ఎలాగో మాస్టారి ఇల్లు చేరుకున్నాం.

అక్కడంతా జనం.

కంగారుగా ఇద్దరం లోపలికెళ్ళాం.

మాస్టారు నన్ను ఓ విశాలమైన గదిలోకి తీసుకెళ్ళారు.

గదిలోకి అడుగుపెడుతూనే ప్రతిమలా అయిపోయాను.


గది గోడల నిండా నా ఫోటోలే. పత్రికల్లోంచి కట్ చేసినవీ, ఎక్కడెక్కడో సంపాదించినవీ కావచ్చు.

ఓ కప్‌బోర్డు నిండా నా రచనలు. దాని మీద అందంగా నా పేరు చెక్కి వుంది.

అప్రయత్నంగా మంచంమీదున్న వ్యక్తిని చూశాను.

అంతే! ఒక్కసారి భూమి కంపించినట్టు, సప్త సముద్రాలూ ఏకమై నన్ను ముంచేస్తున్నట్టు, సుడిగుండంలో చిక్కి నీళ్ళలోకి కూరుకుపోతున్నట్టు అనిపించింది.

కారణం మంచంమీద శవాకారంలా పడున్న ప్రశాంత్. కాదు చిన్నా.



## స్లో... అండ్ స్టడీ!

చాలా కామ్‌గా ఎలాంటి హడావుడీ లేకుండా సూపర్ హిట్టయింది 'తొలి ప్రేమ' చిత్రం. హీరోగా పవన్ కళ్యాణ్ రేంజిని పెంచేసిన 'తొలిప్రేమ'కి ఎక్కడా విమర్శలు రాకుండా ప్రశంసలే రావడం విశేషం. తమిళ యువదర్శకుడు కరుణాకరన్ తొలిసారిగా దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఎంత కామ్‌గా హిట్టయిందో పవన్ కళ్యాణ్ దీని తర్వాత నటిస్తోన్న చిత్రం కూడా అంతే కామ్‌గా నిర్మాణం జరుపుకుంటోందిప్పుడు. ఎలాంటి హడావుడి లేకుండా నిర్మాణం జరుపుకుంటున్న పవన్ కళ్యాణ్ ఈ కొత్త చిత్రానికి కూడా దర్శకుడు కొత్త వాడు కావడం మరో విశేషం. 'తొలిప్రేమ' తర్వాత అనేక ఆఫర్లు వస్తున్నా ఆచితూచి అడుగేయాలనే ఉద్దేశంతో పవన్ వున్నట్టు అర్థమవుతోంది. స్లో.. అండ్ స్టడీ.. విన్స్ ది రేస్..సిద్ధాంతాన్ని ఫాలో అవుతున్నట్టే వుంది. ఆల్ దిబెస్ట్!

–జె.ఎం.

# నపుంసకత-హోమియో నివారణ

నపుంసకత్వంతో బాధపడుతున్నవారి సంఖ్య ఈరోజుల్లో చాలా ఎక్కువగా కనిపిస్తోంది. ఆనందంగా శృంగారంలో పాల్గొలేకపోవడమంత నరకం మరొకటి లేదనిపిస్తుంది. నపుంసకత్వంతో బాధపడేవారు ఎక్కువగా యువకులే కావడం విశేషం! అసలు నపుంసకత్వం అనేది ఒక వ్యాధేనా అని సందేహం! ఈ సమస్యతో బాధపడేవాళ్లలో ఎక్కువమందికి సెక్స్‌పై సరైన అవగాహన లేకపోవడంతో మానసిక వేదనకి గురవుతూ, బంగారు భవిష్యత్తును నాశనం చేసుకున్న యువకులు ఎంతోమంది. పురుష జననేంద్రియ వ్యవస్థలో తేడాలు వుండటం వల్ల నపుంసకత్వానికి గురైనవారు కొద్దిమంది మాత్రమే! ఇలాంటి తేడాలు లేనివాళ్లు అనేక అనుమానాలతో, అపోహలతో లేని జబ్బుని తెచ్చుకుంటున్నారు.



సెక్స్‌కు సంబంధించిన సందేహాలు వున్నప్పుడు వెంటనే డాక్టర్‌ని కలిసి తమ సమస్యను చెప్పి, సందేహాలు తీర్చుకుని, అవసరమైతే సరైన వైద్యం చేయించుకోవడం మంచిది. పెరుగుతున్న సెక్స్ రోగాల కారణంగా సెక్స్ ఎడ్యుకేషన్ అవసరాన్ని అందరూ గుర్తిస్తున్నారు. సెక్స్ గురించి సరైన అవగాహన వున్నప్పుడు, దానివల్ల వచ్చే భయంకరమైన జబ్బులు సిఫిలిస్, గనేరియా, ఎయిడ్స్ రాకుండా తగు జాగ్రత్తలు తీసుకునే అవకాశం కూడా వుంటుంది.

నపుంసకత్వానికి ఎన్నో మందులు మార్కెట్‌లోకి వచ్చాయి. కాని వీటివల్ల ఎంతవరకు ఉపయోగం వుంటుందనేది ఒక ప్రశ్న. నపుంసకత్వం పూర్తిగా మందుల వల్ల తగ్గుతుందనుకుంటే అది సరికాదు, సెక్స్ ఎడ్యుకేషన్ ద్వారా రోగి సమస్యను బాగుచేయవచ్చు.

ఒకోసారి నపుంసకత్వం నిర్ధారించడంలో కూడా పొరపాట్లు జరుగుతుంటాయి. ఏదో ఒకసారి, రెండుసార్లు రతిలో సరిగ్గా పాల్గొలేకపోవడం వల్ల, మరోసారి శీఘ్రస్కలనం కావడం వల్ల తమకు సెక్స్ సామర్థ్యం తగ్గిందని, నపుంసకత్వం వుందని నిర్ధారించుకోవడం పొరపాటు. శృంగారంలో పాల్గొవడం అనేది మానసిక పరిస్థితి మీద, శారీరక స్థితిమీద ఆధారపడి వుంటుంది. భార్యాభర్తల పరస్పర సహకారం మీద కూడా ఆధారపడి వుంటుంది.

మరో రకమైన రోగులు వుంటారు. వీరు సంభోగంలో తృప్తిని పొందుతుంటారు. కాని వారికి తమ అంగం చిన్నగా వుందనేది పెద్ద ధర్మసందేహం. అంగం పరిమాణం కారణంగా తాము సెక్స్‌లో సంపూర్తి ఆనందాన్ని అనుభవించలేకపోతున్నామనే అనుమానం. ఇలాంటివారు నూటికి తొంభయి శాతం మంది వున్నారు. అంగం పరిమాణాన్నిబట్టి భావప్రాప్తి వుండదు, ఇది కేవలం భ్రమ మాత్రమే. పెద్ద అంగం వున్నవాళ్లు, చిన్న అంగం వున్నవాళ్లు సంభోగంలో సరిసమానమైన భావప్రాప్తిని పొందుతారు.

## నపుంసకత్వం-కారణాలు

★ నిరాశ, నిస్పృహలు, ఆరాటం, ఆత్మన్యూనతా భావం, సెక్స్ గురించి సరైన అవగాహన లేకపోవడం లాంటి సమస్యలు నపుంసకత్వానికి దారితీస్తాయి. వీటిని డెవలప్‌మెంటల్ కారణాలంటారు.

★ ఎండోక్రైన్ గ్రంథులలో ఏదైనా ఉబ్బి వుండటం వల్ల, పిట్యూటరీ గ్రంథిలో ట్యూమర్ వుండటం వల్ల, డయాబిటిస్‌లోను, టెస్టిస్‌లోను కొన్నిరకాల జబ్బుల వల్ల, థైరాయిడ్ గ్రంథి ఎక్కువ పనిచేసినా లేక తక్కువ పనిచేసినా వచ్చే సమస్యలలో నపుంసకత్వం ఒకటి. వీటిని ఆర్గానిక్ కారణాలంటారు.

★ అంగానికి వచ్చే జబ్బుల్నిబట్టి నపుంసకత్వం వస్తే వీటిని ప్రాంతీయ కారణాలంటారు.

★ ఎక్కువ లావు వుండటం వల్ల, ప్రోస్టేట్, బ్లేడర్ లాంటి సర్జికల్ ఆపరేషన్స్ వల్ల, స్పైనల్‌కార్డ్ ఇంజ్యూరీ వల్ల, అతిగా త్రాగడం వల్ల కూడా నపుంసకత్వం రావడానికి అవకాశం వుంది. వీటిని ఇతర కారణాలంటారు.

★ పురుషాంగం చల్లబడి వుండటంతో కామవాంఛ అనేది వుండకపోవడం, బీజాలు వాచి గట్టిగా వుండటం, అంగస్తంభన సమస్య, ఆందోళన, విచారము, భయం అధికంగా వుండటం, రతి ప్రారంభించగానే అంగం ముడుచుకుపోవడం, సంభోగ సమయంలో నిద్రలోకి జారుకునే ప్రత్యేక లక్షణం, వీటన్నిటి కారణంగా కూడా నపుంసకత్వం వచ్చే ప్రమాదముంది.

నపుంసకత్వాన్ని నివారించడానికి, రతి సామర్థ్యాన్ని పెంచడానికి హోమియోపతిలో మంచి మందులు వున్నాయి. సెక్స్ గురించి సరైన అవగాహన ఏర్పరుచుకోవడం అన్నిటికంటే ముఖ్యంగా చేయవలసిన పని. ఆపైన సమస్య ఎదురైనప్పుడు డాక్టర్‌ని సంప్రదించడం శ్రేయస్కరం.

-డా. ఎ.సి. రెడ్డి

---

నా చిన్ననాటి ప్రాణస్నేహితుడు, నా ఆత్మీయుడు నా చిన్నా.

ఒక్క అంగలో అతని దగ్గరకెళ్లి అతని చెంపల్ని నా రెండు చేతులతో ఆర్తిగా నొక్కుతూ-

''చిన్నా మైడియర్ చిన్నా'' అన్నాను ఏడుస్తూ.

అతను భారంగా కళ్లు తెరిచాడు.

అతని కళ్లల్లో వేయి పున్నముల వెలుగు.

''మేడమ్'' అస్పష్టంగా అన్నాడు.

''మేడమ్ కాదు చిన్నా నర్మద, నీ నర్మదని'' ఏడుస్తూ అతని గుండెలమీద వాలిపోయాను.

అతని చెయ్యి అతి ప్రయాసగా నా తల నిమిరింది.

''నర్మదా! నీ నవల నాకు అంకితం ఇవ్వవూ?'' అతని గొంతు క్షీణిస్తోంది. మాట అస్పష్టంగా వుంది.

''చిన్నా'' అంతకన్నా మాట్లాడలేకపోయాను.

''ఇవ్వాలి నర్మదా. చక్కని పదాలతో, అభిమానంతో నీ నవల నాకంకితం ఇవ్వాలి. నాకింక జీవితంలో ఏకోరికా లేదు. ఈ ఆశతోనే కోరి మృత్యువుని కౌగలించుకుంటున్నాను'' పక్కనున్న పాయిజన్ బాటిల్ చూపిస్తూ నవ్వాడు చిన్నా.

నాకు దుఃఖం ఆగలేదు. అతని మీద పడి బావురుమన్నాను.

''ఎంతపని చేశావు చిన్నా? ఆనాడే నువ్వెవరో నాకెందుకు చెప్పలేదు. అభిమానిలా ఎందుకు నాటకం ఆడావు?'' అన్నాను ఏడుస్తూనే.

అతను అతి ప్రయాసగా నవ్వాడు.

''ఆనాడడిగితే నాకు ముద్దు ఇచ్చేదానివా?''

ఛళ్లున చెంపమీద కొట్టినట్టయింది.

నిజం. అతను చిన్నా అని తెలిస్తే మాత్రం అతన్ని కిస్ చేసేదాన్నా?

''చెప్పు నర్మదా. నువ్వు కిస్ చెయ్యలేవు. ఎందుకంటే నువ్వు పెళ్లయిందానివి. కానీ నా కోరిక తీరందే నేను బ్రతకలేను. అందుకే... అందుకే...'' అతని మాట మరింత క్షీణించింది.

నా శరీరంలోని రక్తమంతా నీరుగా మారినంత నీరసం వచ్చేసింది. చిన్ననాటి నా ఆత్మీయుడైన చిన్నా కళ్లముందు నిలిచాడు. నా ప్రస్తుతపు వునికీ, వయసు అన్నీ మర్చిపోయాను. ఆర్తిగా అతన్ని పట్టుకుని అతని నుదుటిమీదా, చెంపలమీదా ముద్దులుపెట్టి ఉక్కిరిబిక్కిరి చేశాను.

ఆరిపోయే దీపానికి వెలుగన్నట్లు అతని కళ్లు తళుక్కుమన్నాయి.

''నర్మదా! ఆ పాట పాడవూ?'' అన్నాడు ఆశగా.

నేనాలోచించలేదు. అతనిమీద వాలిపోయి అతని చెవిలో 'మనసున మల్లెల మాలలూగెనే' అంటూ అతనికి ప్రాణప్రదమైన పాట అతి ప్రయాసగా పాడాను.

''గడియయేని ఇక విడిచిపోకుమా. ఎగసిన హృదయము పగులనీకుమా'' అన్నప్పుడు అతని చెయ్యి నా చేతిని గట్టిగా పట్టుకుంది.

''చాలు నర్మదా చాలు. నాకీ తృప్తి చాలు. ఇంక నీ రచన...''

''నీకే అంకితం చిన్నా'' దుఃఖంతో నిండిన గొంతుతో అన్నాను అతని మాట పూర్తి కాకుండానే-

అతని పెదవులు హాయిగా నవ్వాయి. అతని విశాలనేత్రాలు తృప్తిగా మూసుకున్నాయి.

అంతే!

నవ్విన ఆ పెదవులు మరి మూసుకోలేదు. మూసిన ఆ కళ్లు మరి తెరుచుకోలేదు.

అంతా ఒక్కసారి గొల్లుమన్నారు.

నాకు దుఃఖం రాలేదు. మనసు మాత్రం శూన్యంగా, ఎడారిలా అయిపోయింది.

★